విద్యార్థులకు ప్రయోగాలపై శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ఎసిటి సైన్స్ సెంటర్‌లో బుధవారం ఎన్‌టిఆర్ కాలనీ రాజీవ్ మున్సిపల్ పాఠశాల 8 తరగతి విద్యార్థులకు ప్రయోగాలపై శిక్షణ ఇచ్చారు. విద్యుత్ వాహకాలు, బంధకాలు, విద్యుత్ ప్రవాహం వల్ల కలిగే రసాయన ఫలితం, అయస్కాంత ఫలితం, ఎలక్ట్రోస్కోప్ తయారీ, ఎలక్ట్రో ప్లేటింగ్, స్థావర విద్యుత్తు వంటి ప్రయోగాలు విద్యార్థులతో చేయించారు.

నిలిచిన రైతుబంధు

- పథకం అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం
- అవగాహన మరచిన అధికారులు
- దళారులకు అమ్ముకుంటున్న రైతులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వ్యవసాయ మార్కెట్ కమిటీలు గత వైభవాన్ని కోల్పోయాయి. ప్రభుత్వం నుంచి నిధులు రాక, ఆదాయం లేక ఎఎంసిలు సతమతమవుతున్నాయి. దీంతో నిర్వహణ సైతం కష్టతరంగా మారుతుంది. ఈ నేపథ్యంలో ఏపి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ శాఖ ద్వారా రైతు బంధు' అనే పథకాన్ని అనికేళ్లుగా అమలు చేస్తోంది. అయితే గత వైసిపి ప్రభుత్వం ఈ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడంతో ఐదేళ్ళుగా నిలిచిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతయినా దీనిని పక్కాగా అమలు చేస్తారని రైతాంగం ఆశిస్తున్నా ఈ పథకం అమలు అవుతుందో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కాకినాడ జిల్లాలో 9 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. కాకినాడ అర్బన్, కరప, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట, సామర్లకోట, పెద్దాపురం ప్రాంతాల్లో ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో 15,055 మెట్రిక్ టన్నుల సామర్ధ్యంతో 16 గోదాముల ఉన్నాయి. ప్రస్తుతం 6 వరకూ గోదాములు నిండి ఉన్నాయి.

రూ.2 లక్షల వరకూ రుణం

రైతులకు గిట్టుబాటు ధర రాని సందర్భంలో పంటలను మార్కెట్ గోదాముల్లో నిల్వ ఉంచి, సరుకు విలువలు 75 శాతంగానీ ఎక్కువ మొత్తంలో రూ.2 లక్షల వరకూ గానీ రైతులు రుణం పొందవచ్చు. ఈ రుణంపై 180 రోజుల వరకూ వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. రుణం పొందిన 180 రోజుల నుంచి 270 రోజల వరకూ అధికారులు కేవలం 12 శాతం వడ్డీ మాత్రమే రైతుల నుంచి వసూలు చేస్తారు. నిల్వ చేసిన ఉత్పత్తులకు బీమా సౌకర్యం కూడా ఉంటుంది. రైతులకు ఎంతో ప్రయోజనం కలిగించే ఇటువంటి పథకం ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా అమలుకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నా...నేటికీ అనేక మంది రైతులు ధాన్యాన్ని చివరకు దళారులకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో గిట్టుబాటు ధర రాక అప్పుల పాలవుతున్న దుస్థితి నెలకొంటుంది. మరోవైపు ప్రకృతి వైపరీత్యాల వలన మరింత ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు.

ప్రభుత్వం బడ్జెట్ కేటాయిస్తుంది

రైతు బంధు పథకంలో పంట ఉత్పత్తులను దాచుకుంటే ప్రభుత్వం రుణాలకు అవకాశం కల్పిస్తుంది. ఇందుకోసం బడ్జెట్ కూడా కేటాయిస్తుంది. అయితే ఈ పథకంలో భాగంగా ఇప్పటివరకు ఎవరూ కూడా పంట ఉత్పత్తులను గోదాముల్లో దాచుకోలేదు. ప్రభుత్వం రుణాలు ఇస్తుంది తప్ప వడ్డీ రాయితీ ఇవ్వడం లేదు. రైతులు దాన్యాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకుంటున్న నేపథ్యంలో గోదాముల్లో దాచుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. రైతు బంధు పథకంపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం.

-రాఘవేంద్ర, మార్కెటింగ్ అధికారి, జిల్లా వ్యవసాయ వాణిజ్యం

అమలు కాని పథకం

రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేయాల్సిన వ్యవసాయ మార్కెట్ శాఖపై ప్రభుత్వం నిర్లక్ష్యం వలన క్రమంగా నీరుగారుతోన్న పరిస్థితి ఏర్పడింది. అన్నదాతల ప్రయోజనార్థం ఉపయోగపడాల్సిన వివిధ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా రైతులు తమ ఉత్పత్తులను వ్యవసాయ మార్కెటింగ్ శాఖ గోదాముల్లో నిల్వ ఉంచుకుని రుణం పొందేందుకు ఏర్పాటు చేసిన రైతు బంధు పథకం గత ఐదేళ్ళుగా ఎక్కడా అమలు కావడంలేదు. ప్రస్తుతం ఒక్క రైతు ఉత్పత్తికి కూడా గోదాముల సౌకర్యం కల్పించలేదు.

అవగాహన కల్పించే వారు కరువు

ఈ పథకం వల్ల ఉపయోగాలపై అధికారులు రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంది. కానీ దీనిపై వారిని ప్రోత్సహించిన దాఖలాలు కనిపించడం లేదు. కరపత్రాలు పంపిణీ, అవగాహనా సదస్సులు వంటి కార్యక్రమాలు అమలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. మరోవైపు ప్రభుత్వం నుంచి పూర్తిగా సహకారం అందడం లేదు. ఈ పథకంలో రైతులు ఉత్పత్తులను గోదాముల్లో దాచుకుంటే ప్రభుత్వం రుణం ఇస్తుంది తప్ప వడ్డీ రాయితీ అనేది నిలిపివేసింది. దీంతో రైతులు కూడా పెద్దగా ఆసక్తి చూపని పరిస్థితి. గోదాముల్లో దాచుకుని రుణాలు పొందేందుకు ఏటా ప్రభుత్వం కొంతమేర బడ్జెట్ కేటాయిస్తున్నప్పటికీ వడ్డీ రాయితీ ఇవ్వని కారణంగా రైతులు నిరాశకు గురవుతున్నారు. అధికారులు కూడా నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని మార్కెట్ కమిటీల పరిధిలో పథకంపై రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంది. రైతులకు రుణంతోపాటు వడ్డీ రైతు కూడా అందజేయాలి.

దిక్కుతోచక దళారులకే...

జిల్లాలో ప్రతి సంవత్సరం ఖరీఫ్, రబీ సీజన్లలో కలిపి సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుంది. ఒక్కో సీజన్లో సుమారు 2.50 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రైతులు వరిని పండిస్తున్నారు. దళారుల ఇష్టారాజ్యం, సిండికేటు అవ్వడం వంటి కారణాలతో వారికి సరైన గిట్టుబాటు ధర అందడంలేదు. వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నా ఫలితం ఉండటం లేదు. గిట్టుబాటు ధర వచ్చేంత వరకూ ఉత్పత్తులను దాచుకుందామనుకున్నా సరైన సౌకర్యాలు లేని పరిస్థితి ఏర్పడింది.

కలెక్టర్ షాన్‌మోహన్‌కు స్వాగతం పలుకుతున్న సిబ్బంది

రెడ్ క్రాస్ సేవలు అభినందనీయం: కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఇండియన్ రెడ్ క్రాస్ అందిస్తున్న సేవలు అభినందనీయమని కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి అన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో వాకలపూడిలో నిర్వహిస్తున్న రెడ్ క్రాస్ హోం ఫర్ సీనియర్ సిటిజన్స్‌ను బుధవారం కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వైడి.రామారావు వృద్ధులకు అందిస్తున్న సదుపాయాలు, ఇతర వసతులను కలెక్టర్‌కు వివరించారు. గదులను పరిశీలించి, వృద్ధులతో ముచ్చటించారు. అనంతరం తిమ్మాపురంలోని రెడ్ క్రాస్ గ్రీన్ ఫీల్డ్ అంధుల ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించారు. అంధ విద్యార్థులకు అందిస్తున్న విద్యా బోధన, కల్పిస్తున్న ఇతర సదుపాయాలను అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఎంతో అంకితభావంతో సేవలు అందిస్తుందని కొనియాడారు. సీనియర్ సిటిజన్స్‌కి, అంధ విద్యార్థులకు రెడ్ క్రాస్ సిబ్బంది అమూల్యమైన సేవలను అందిస్తున్నారని కితాబు ఇచ్చారు. అలాగే సాంభమూర్తి నగర్‌లోని ప్రభుత్వ అంధుల ఆశ్రమంకి ప్రత్యామ్నాయ భవనం నిమిత్తం కాకినాడ పట్టణంలోని వివిధ భవనాలను పరిశీలిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ పర్యటనలో జడ్‌పి డిప్యూటీ సిఇఒ రామ్‌గోపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

మల్లు స్వరాజ్యంకు ఘన నివాళి

ప్రజాశక్తి - పిఠాపురం, గొల్లప్రోలు

పిఠాపురంలో నివాళులర్పిస్తున్న ప్రజలు

పిఠాపురం మండలం మంగితుర్తిలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు మల్లు స్వరాజ్యంకు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం వర్ధంతిని నిర్వహించారు. తొలుత ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ జిల్లా కన్వీనర్ ఎన్.సూర్యనారాయణ మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో జన్మించిన మల్లు స్వరాజ్యం చిన్నతనంలోనే కమ్యూనిస్టు భావాలను అలవర్చుకున్న పేదల కోసం ఉద్యమించారని అన్నారు. నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణా సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి కె.సింహాచలం, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ నాయకులు గుర్రాల ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మామిడి ఏసుబాబు, డెక్కల లాజరు, మహిళలు వై.అన్నవరం, అచ్చియమ్మ, ఎం.నాగమణి పాల్గొన్నారు. అలాగే గొల్లప్రోలులోని ఎస్‌సి కాలనీలో జన విజ్ఞాన వేదిక, మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం 3వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మద్యపాన వ్యతిరేక ప్రచార కమిటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కన్వీనర్ ఎన్ సూర్యనారాయణ, జన విజ్ఞాన వేదిక మండల అధ్యక్షుడు ఏలేటి నానిబాబు, సోమల సత్యవతి, బర్రె మేరీ, బర్రెనాగలక్ష్మి, చిన్నోడు, మహిళలు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న విజయబాబు

ప్రకృతి సంరక్షణే లక్ష్యం కావాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మానవ మనుగడకు దోహదం చేసే ప్రకృతిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని ప్రకృతి పరిరక్షణ సంఘం అధ్యక్షుడు, ప్రముఖ వైద్యుడు డాక్టర్ సఖిరెడ్డి విజయబాబు పిలుపునిచ్చారు. బుధవారం సంఘం సభ్యుడు తాళ్లూరి గొల్లజిరావు కుమారుడు కామేష్ వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక ఆశ్రమంలో మొక్కలు నాటారు. ఆశ్రమ విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా విజయబాబు మాట్లాడుతూ పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి మొక్కలు నాటడమే శరణ్యం అన్నారు. భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం తోపాటు వాటిని సంరక్షించడం ప్రధాన బాధ్యత అన్నారు. తమ సంఘం ద్వారా ఇప్పటికే 300 పైగా మొక్కలు నాటడంతో పాటు తమ సంఘ సభ్యులు ప్రాంతాలవారీగా వాటిని పరిరక్షించే బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి గొల్లాజిరావు, వరుపుల చిట్టిబాబు, గోళ్ళ నాగేశ్వరరావు, ఊర కృష్ణ, తిరగటి వెంకటేశ్వరరావు, వాగు రాజేష్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



పాలకులు మారినా
తగ్గని యాప్‌ల భారం

బెట్టింగ్‌కు బానిసై దొంగైన ఉద్యోగి

- భారీ దోపిడీకి పిస్టోళ్లు సిద్ధం చేసిన వైనం
- అడ్డుకట్ట వేసిన పోలీసులు
- రెండు పిస్టళ్లు, 17 బుల్లెట్లు స్వాధీనం

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

ఆన్‌లైన్ బెట్టింగ్‌లు, వ్యసనాలకు బానిసైన ఒక బ్యాంకు ఉద్యోగి దొంగగా మారిన వైనం వెలుగులోకి వచ్చింది. ఉద్యోగిగా పనిచేస్తూనే ఆన్‌లైన్ బెట్టింగులకు అలవాటు చేసుకున్న ఆ ఉద్యోగి బ్యాంకుకు చెందిన బంగారాన్ని కాజేసి సొంతానికి వినియోగించుకున్నాడు. బ్యాంకు అధికారులకు విచారణలో తేలడంతో ఉద్యోగం నుంచి సస్పెండ్ చేశారు. దీంతో మహిళ మెడలో గొలుసును దొంగిలించిన అతడు బ్యాంకు ఎటిఎంకు కన్నవేశాడు. అంతటితో ఆగకుండా భారీ దోపిడీకి పాల్పడి జీవితంలో స్థిరపడిపోవాలనే ఆలోచనతో బీహార్ వెళ్లి రెండు పిస్తోళ్లు తెచ్చుకున్నాడు. అయితే ఇతగాడి దురాలోచనకు కాకినాడ పోలీసులు అడ్డుకట్ట వేశారు. అతగాడిని పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సర్పవరం పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌పి జి.బిందుమాధవ్ ఈ ఘటనకు సంబంధించిన వివరాలను బుధవారం మీడియాకు వివరించారు. విశాఖపట్నంకు చెందిన చిటికెల నాగేశ్వరరావు గతంలో చైతన్య గోదావరి బ్యాంక్లో ఉద్యోగం చేసేవాడు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో పనిచేసే సమయంలో ఆన్‌లైన్ బెట్టింగ్, ఇతర వ్యసనాలకు అలవాటుపడి సుమారు 900 గ్రాముల బంగారాన్ని వాడుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడు. దీంతో బ్యాంక్ అధికారులు అతనిని సస్పెండ్ చేశారు. ఈ క్రమంలో అతను ఏలేశ్వరంలోని చైతన్య గోదావరి బ్యాంక్ ఎటిఎం నుంచి దొంగతనంగా పాస్ కోడ్ ఉపయోగించి రూ.2.30 లక్షలను చోరీ చేశాడు. మరోసారి ఒక మహిళ మెడలో గొలుసును దొంగిలించాడు. 4 దఫాలు రాత్రి సమయాల్లో నేరాలకు పాల్పడ్డాడు. ఒక మోటార్ సైకిల్‌ను దొంగిలించాడు. చిటికెల నాగేశ్వరరావుపై ఐదు ప్రాంతాల పోలీస్ స్టేషన్లో కేసులు నమోదైనట్లు చెప్పారు. ఒకేసారి జీవితంలో స్థిర పడిపోదామనే ఉద్దేశంతో యూట్యూబ్ ద్వారా తెలుసుకుని బీహార్లోని ముంగర్ ఏరియాకి వెళ్లి రెండు పిస్టళ్ళు (తుపాకులు), 17 బుల్లెట్లను కొనుగోలు చేశాడు. ఈ క్రమంలో దోపిడీ చేసేందుకు ప్రయత్నం చేస్తూ విశాఖపట్నం సిటీ, రూరల్ ప్రాంతాలతో పాటు నర్సీపట్నం, ఆంధ్ర- తమిళనాడు బోర్డర్ల వద్ద రెక్కీలు నిర్వహించాడు. ఈ క్రమంలో తమకు వచ్చిన సమాచారం మేరకు గొల్లప్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలో అతనిని అరెస్టు చేసి నేరస్తుడి నుంచి రెండు పిస్టళ్ళను, 17 బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి తెలిపారు. ఈ సమావేశంలో ఎస్‌టిపిఒ మనీష్ దేవరాజ్ పాటిల్, సిఐ డిఎస్.చైతన్యకృష్ణ, ఎస్‌ఐలు మురళీమోహన్, రవీంద్రనాథ్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పిస్తోళ్లను ప్రదర్శిస్తున్న ఎస్‌పి బిందుమాధవ్

మతి స్థిమితం లేని యువతికి వైద్యం

ప్రజాశక్తి - కాకినాడ

సుమారు 10 రోజుల నుంచి కాకినాడ నగరంలో మతిస్థిమితం లేక శరీరంపై సగం దుస్తులు వేసుకుని తిరుగుతున్న యువతిని చూసిన ఒక న్యాయమూర్తి మానవతాదృక్పథంతో ఆలోచించి ఆమెకు వైద్యం అందించేందుకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆమెను అధికారులు జిజిహెచ్‌కు తరలించి వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ యువతికి సంబంధించిన వివరాలను లీగల్ సెల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, మూడవ అదనపు జిల్లా కోర్టు జడ్జి పి.కమలాదేవి బుధవారం కోర్టు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడారు. 2 రోజుల క్రితం తాను బయటకు వస్తుండగా మతిస్థిమితం లేక ఒంటిపై సగం దుస్తులు ధరించి తిరుగుతున్న యువతిని గమనించి సిబ్బందికి, పోలీసులకు సమచారాం ఇచ్చినట్లు తెలిపారు. గత 10 రోజులుగా ఆవిధంగా తిరుగుతున్నట్లు పోలీసులు ఇచ్చిన సమాచారంతో తాను ఆశ్చర్యానికి గురయ్యానన్నారు. ఆమెకు మానసిక వైద్యం అందించాలని రిసెప్షన్ అనే ఆర్డర్ ఇవ్వడంతో ఆమెకు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ఆమె వివరాలు కొద్దిగా తెలుసుకున్నామని కమలాదేవి చెప్పారు. ఆ యువతి కాకినాడ నగరానికి చెందినట్లుగాను వైద్య విద్య చదివినట్లుగా విచారణలో తేలిందన్నారు. త్వరలోనే ఆ యువతిని పూర్తి వివరాల సేకరించి వారి ఇంటికి పంపిస్తామని చెప్పారు. ఈ విధంగా మతిస్థిమితం లేక ఎంతోమంది యువతులు దుస్తులు లేకుండా తిరిగేవారు ఉన్నారని, వారి పట్ల ఎంతో దయగా వ్యవహరించాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు.

మీడియాతో మాట్లాడుతున్న జడ్జ్ కమలాదేవి

మాలలను అణిచేందుకు టిడిపి కుట్ర

రాష్ట్రంలో మాల జాతిని అణిచేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాలమహానాడు, అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ఆరోపించారు. ఎస్‌సి వర్గీకరణకు కూటమి ప్రభుత్వ మంత్రివర్గం ఆమోదం తెలపడాన్ని నిరసిస్తూ జిల్లాలోని పలు ప్రాంతాల్లో నిరసనలు వ్యక్తం చేశారు. మాలమహానాడు నాయకులను పోలీసులు గృహ నిర్బాంధం చేశారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట ఎస్‌సి వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప గృహాన్ని ముట్టడించేందుకు మాలలు ప్రయత్నించారు. దీంతో ఎడిబి రోడ్డులోని అచ్చంపేట జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డగించారు. నియోజకవర్గం వ్యాప్తంగా మాల మహానాడు నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు చేశారు. పోలీసుల నుంచి తప్పించుకుని ఎంఎల్‌ఎ చినరాజప్ప గృహాన్ని ముట్టడించేందుకు వెళ్లిన మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు లింగం శివప్రసాద్, మాల జెఎసి అధ్యక్షులు బుంగ సతీష్‌కుమార్, ఇతర నాయకులను డిఎస్‌పి డి.శ్రీహరిరాజు, సిఐ కృష్ణభగవాన్, పెద్దాపురం ఎస్‌ఐ మౌనిక మార్గ మధ్యలో వారిని అడ్డగించారు. దీంతో ఎడిబి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ ఆర్టికల్ 341ను తుంగలో తొక్కి ప్రభుత్వం వర్గీకరణ అమలుకు ఆమోదం తెలిపిందన్నారు. గతంలో ఇదే సుప్రీంకోర్టు వర్గీకరణ చెల్లదని తీర్పు ఇచ్చిందని, ఇప్పుడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒత్తిడితో మరో బెంచ్ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. వర్గీకరణ తప్పదంటే దేశవ్యాప్తంగా అమలయ్యేలా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం వారు స్థానిక రెవెన్యూ కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించారు. ఎంఎల్‌ఎ ఇంటి వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. **కరప** ఎస్‌సి వర్గీకరణ పేరుతో రాష్ట్రంలో మాల జాతిని అణిచివేసేందుకు కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తుందని మాలమహానాడు నాయకులు మాతా అప్పారావు, సవిలే రాజేష్ ఒక ప్రకటనలో ఆరోపించారు. రాష్ట్రంలో 25 లక్షలు ఉన్న మాదిగలకు 6.5 శాతం, 35 లక్షలు ఉన్న మాలలకు 7.5 శాతం రిజర్వేషన్లు చేయడం వెనుక కుట్ర ఉందన్నారు. ఎస్‌సి జనాభాపై ప్రభుత్వం ప్రకటించిన లెక్కలే తప్పులు తడకగా ఉందన్నారు. వర్గీకరణ విషయంలో మాలలకు అన్యాయం జరుగుతుంటే టిడిపిలో ఉన్న మాల ఎంఎల్‌ఎలు స్వాగతించడం దారుణమన్నారు. 14 సంవత్సరాల కిందటి జనాభా ప్రాతిపదికన వర్గీకరణ చేయడమేమిటని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం పునరాలోచన చేయకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. **కాకినాడ** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎస్‌సి వర్గీకరణను నిరసిస్తూ దేశవ్యాప్త ఉద్యమాన్ని ఉధృతం చేయనున్నట్లు మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు ఆర్ఎస్.రత్నాకర్ తెలిపారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్‌సి వర్గీకరణ విషయంలో చంద్రబాబు తప్పు చేస్తున్నారని, ఈ ప్రక్రియ ఎస్‌సిలను అనగదొక్కే కుట్రలో భాగమేనని అన్నారు. తక్షణమే ఎస్‌సి వర్గీకరణ బిల్లును ఇద్దరు సిఎంలు విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాలమహానాడు కార్యకర్తలు, రాక్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సామర్లకోటలో నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

హాల్ టికెట్లు నిలుపుదల చేయరాదు : కలెక్టర్

ప్రజాశక్తి - కాకినాడ

పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాల మంజూరు కారణంగా విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు హాల్ టికెట్లు నిరాకరించడం, పరీక్షలు పాసైన విద్యార్థులకు ఉత్తీర్ణతా సర్టిఫికేట్ల జారీ నిలుపుదల చేయడం వంటి చర్యలకు పాల్పడ వద్దని కలెక్టర్ షాన్ మోహన్ సగిలి కళాశాల యాజమాన్యాలకు సూచించారు. విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ ఉపకారవేతన పథకం పరిధిలో ఉన్న కళాశాలలు అన్నింటికి ఫీజు రియంబర్సుమెంట్ సొమ్మును నేరుగా ఆయా కళాశాలలకు విడుదల చేయడంతో పాటు, దశల వారీగా పాత బకాయిలను కూడా చెల్లించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార:వేతనాల మంజూరు కారణంగా విద్యార్థులకు పరీక్షలు వాసేందుకు హాల్ టికెట్లు నిరాకరించడం, పరీక్షలు పాసైన విద్యార్థులకు ఉత్తీర్ణతా సర్టిఫికేట్ల జారీ ఆపు చేయడం వంటి చర్యలకు పాల్పడ వద్దని కోరారు. ప్రభుత్వ ఆదేశాలను ధిక్కరిస్తే ఆయా విద్యా సంస్థల యాజమాన్యాలపై తగుచర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

నేటి నుంచి అంగన్‌వాడీలకు శిక్షణ

ప్రజాశక్తి - పెద్దాపురం, గొల్లప్రోలు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నేటి నుంచి 3 రోజులపాటు స్థానిక ఎన్‌టిఆర్ కాలనీలోని రాజీవ్ మున్సిపల్ పాఠశాలలో అంగన్‌వాడీలకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు సిడిపిఒ జి.ఉష తెలిపారు. ప్రాజెక్టు పరిధిలోని పెద్దాపురం, సామర్లకోట పట్టణాలు, రూరల్ గ్రామాలకు చెందిన అంగన్‌వాడీలకు విడతల వారీగా శిక్షణ ఉంటుందన్నారు. ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తారన్నారు.గొల్లప్రోలు మండలంలోనీ వన్నెపూడి జడ్‌పి హైస్కూల్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలకు 3 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నట్లు సిడిపిఒ దుర్గాదేవి తెలిపారు. నేటి నుంచి 22వ తేదీ వరకూ తరగతులు ఉంటాయని తెలిపారు. ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు ఉంటాయని తెలిపారు.

రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - సామర్లకోట, కాజులూరు

పట్టణంలో ఇబిసిలకు చెందిన యువతకు రుణాలు కల్పించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎ.శ్రీవిద్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వ తేదీలోపు ఇడబ్ల్యూఎస్‌కి చెందిన వైశ్య, రెడ్డి, క్షత్రియ, కమ్మ, బ్రాహ్మణ, ఇబిసికి చెందిన కాపు, తెలగ, ఒంటరి, బలిజ సామాజిక వర్గాలకు చెందిన యువత దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు నేరుగా రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, కుల ధృవీకరణ పత్రము, విద్యార్హతలు, పథకం మంజూరుకు కావల్సిన అనుభవ పత్రాలు, మొబైలు ఫోనుతో సమీపంలోని సచివాలయాలు, మీ సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కాజులూరు మండలంలో ఇడబ్ల్యూఎస్, ఇబిసిలకు చెందిన యువత రాయితీపై ఇచ్చే రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందన్నారు

21న మినీ జాబ్ మేళా

ప్రజాశక్తి - పిఠాపురం

ఎపి రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మినీ జాబ్‌మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయా సంస్థల అధికారులు శ్రీనివాస్, కొండలరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ కంపనీలు హాజరుకానున్నాయని ఆయన తెలిపారు. ఎస్‌ఎస్‌సి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసి 19 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల వారు అర్హులని అన్నారు. ఈ జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలకు ఉచితంగా కుట్టు శిక్షణ

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

మహిళలకు ఉచితంగా టైలరింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 50 సంవత్సరాలు మధ్య వయసు ఉన్న అన్ని సామాజిక వర్గాల మహిళలకు స్వయం ఉపాధి కల్పనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చెప్పారు. 45, 60, 90 రోజుల శిక్షణ ఇస్తామని చెప్పారు. ఆసక్తి కలిగిన మహిళలు రేషన్ కార్డ్, కమ్యూనిటీ ధ్రువపత్రం, ఆధార్ కార్డ్, మొబైల్ నెంబర్‌తో ఆయా గ్రామ సచివాలయంలో వెల్ఫేర్ సిబ్బందిని సంప్రదించి ఈనెల 22వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

నేరాలు ఘోరాలు

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు గ్రామ శివారు అమ్మి గుంటలోని రవళి స్పిన్నర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేస్తున్న ఒడిశాకు చెందిన జలకిమజీ(19) మంగళవారం అర్ధరాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. రాత్రి సుమారు రెండు గంటల ప్రాంతంలో గదిలో ఫ్యాన్‌కి చున్నీతో ఉరివేసుకుని చనిపోయిందన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ ఎన్.నరేంద్ర పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి పంపారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

హత్య కేసులో జీవిత ఖైదు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

హత్య కేసులో నేరం రుజువు కావడంతో ధవళేశ్వరం గ్రామానికి చెందిన దాడి గణేష్‌కు జీవిత ఖైదు, రూ.5వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు నిచ్చారు. విశాఖ జిల్లా నర్సీపట్నం మండలం చెట్టిపల్లికి చెందిన దాడి గణేష్, ధవళేశ్వరం గ్రామానికి చెందిన వరలక్ష్మిని 12 ఏళ్ల క్రితమే ప్రేమ వివాహం చేసుకున్నాడు. అప్పటి నుంచి వారు ధవళేశ్వరంలోని ఎర్రకొండలో కాపురం ఉన్నారు. తరువాత రాజవోలు గ్రామం గాయత్రి నగర్‌కు నివాసాన్ని మార్చారు. అనుమానంతో తన భర్త హింసించాడు. 2019 జనవరి 28వ తేదీ సాయత్రం 5 గంటల సమయంలో గణేష్ మద్యం సేవించి పీటతో భార్య వరలక్ష్మి తలపై దాడి చేశాడు. అనంతరం కూరగాయల చాకుతో గొంతుపై పొడిచి హత్య చేశాడు. అనంతరం బావమరిది కుంచాల శ్రీనుకు ఫోన్ చేసి 'నీ చెల్లిని కొట్టి చంపేశాను, వెళ్లి చూసుకో' అని చెప్పి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అప్పటి ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్.వెంకయ్య ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు. అనంతరం సిఐలు ఇ.బాలసౌరి, ఎ.శ్రీను సమగ్ర దర్యాప్తు ఛార్జ్ షీట్ దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావడతో జీవిత ఖైదు, రూ.5వేల జరిమానా, జరిమానా కట్టని పక్షంలో అదనంగా మరో రెండు నెలల సాధారణ జైలు విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

మనస్థాపానికి గురై భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

భార్య తనపై కేసులు పెట్టడంతో మనస్థాపానికి గురై పాలంగి గ్రామానికి చెందిన ఉండ్రాజవరపు కిరణ్‌కుమార్(47) ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ జి.శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు పాలంగికి చెందిన ఉండ్రాజవరపు కిరణ్‌కుమార్, విజయవాడకు చెందిన మంజు తో 16 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. వివాహమైన కొన్ని ఏళ్ల తర్వాత ఉద్యోగ నిమిత్తం కిరణ్ కుమార్ సింగపూర్ వెళ్ళాడు. సెలవులపై ఇంటికి వచ్చాడు. ఈ సమయంలో భార్య, భర్తల మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలో భార్య మంజు భర్త కిరణ్ కుమార్ పై మూడు కేసులు పెట్టింది. ఈ నేపథ్యంలో ఏడాది క్రితం ఉద్యోగం వదిలేసి, భార్యాభర్తలిరువురు కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. దీంతో మనస్థాపానికి గురైన కిరణ్‌కుమార్ మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి ఉండ్రాజవరపు సౌలురాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఎస్ఐ కె.రామకృష్ణ కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

గర్భిణులకు అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక ప్రభుత్వాసుపత్రికి చికిత్స కోసం వచ్చిన గర్భిణులకు మన పెద్దాపురం ఫేస్‌బుక్ బృందం అన్నదాన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫేస్‌బుక్ అడ్మిన్ పెదిరెడ్డి నరేష్ మాట్లాడుతూ ప్రతి బుధవారం దాతల సాయంతో ఈ అన్నదానం నిర్వహిస్తున్నామన్నారు. భీమవరానికి చెందిన రేలంగి శ్రీనివాసరావు జ్ఞాపకార్థం ఆయన కుమారుడు అనిల్ ఆర్థిక సాయాన్ని అందించారని తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో మాతృత్వం కార్యక్రమం ఏర్పాటు చేసి 50 వారాలు పూర్తయిన సందర్భంగా పట్టణానికి చెందిన మట్టే శ్రీనివాస్, విద్యుల్లత దంపతులు 100 మంది గర్భిణులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మట్టే శ్రీనివాస్, ప్రకాష్, రాజేష్, గ్రూపు సభ్యులు హైదర్ ఆలీ, నవీన్ నాని, కొల్లి దుర్గాప్రసాద్, లక్ష్మీరత్నం, జయశ్రీ, ఆనంద్ పాల్గొన్నారు.

రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడ

నగర పరిసర ప్రాంతాలలో రెడ్ కాన్వెంట్ స్టూడెంట్స్ (1978) చారిటబుల్ ట్రస్ట్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ సైకియాట్రిస్ట్ డాక్టర్ గొర్తి సుబ్బారావు తెలిపారు. బుధవారం ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్లోని డాక్టర్ బాదం బాలకృష్ణ క్లినికల్ ల్యాబ్ ప్రాంగణంలో ట్రస్ట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.1 లక్ష చెక్కును భద్రాచలం వృద్ధాశ్రమానికి విరాళంగాను, మరో రూ.1 లక్ష నలుగురు పేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌గా చెక్కులను పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు బాదం బాలకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవా కార్య క్రమాలలో తాను భాగస్తుడు కావడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బాదం బాలకృష్ణ ట్రస్ట్ ట్రెజరర్ జగన్నాధరావు, సభ్యులు సీమకుర్తి పాపారావు, బోడా ఆనంద్, రామ్‌చరణ్, పద్మనాభం పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులకు బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కాకినాడకు చెందిన అంజు కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యులు, వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 10 మందిని కళ్ళజోళ్ళకు, ఐదుగురిని ఆపరేషన్లకు ఎంపిక చేశారు. డాక్టర్ తేజ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో డిటి కాంతారావు, డాక్టర్ సంహిత, డాక్టర్ సాయి ప్రియ, డాక్టర్ సుల్తాన్, ఆసుపత్రి మేనేజర్ పాల్గొన్నారు.

ఆదిత్యలో ముగిసిన ప్రో కార్టింగ్

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని సూరంపాలెంలో ఆదిత్యలో జరుగుతున్న ప్రో కార్టింగ్ ఎండురన్స్ ఛాంపియన్ షిప్ 2025 సీజన్-5 పోటీలు బుధవారంతో ముగిశాయి. ఈ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా తమిళనాడు రాష్ట్రం నుంచి మొత్తం 13 జట్లు పాల్గొన్నాయి. బుధవారం జరిగిన పోటీలను అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ హెడ్ అఫ్ అడ్వాన్స్ ఇంజనీరింగ్ గ్రూప్ డాక్టర్ గంగారెడ్డి ప్రారంభించారు. హోరాహోరీగా సాగిన ఎండురన్స్ పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ విజేతలను డిప్యూటీ ప్రో -ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. ఈ పోటీలో విన్నర్‌గా విశాఖపట్నంకు చెందిన రఘు ఇంజనీరింగ్ కాలేజ్, రన్నర్‌గా భీమవరంకు చెందిన ఎస్ఆర్‌కెఆర్ జట్లు నిలిచింది. విన్నర్ జట్టుకు రూ.75 వేలు, రన్నర్ జట్టుకు రూ.50 వేలు, ఎండురన్స్ విన్నర్‌కి రూ.50 వేలు, రన్నర్‌కి రూ.25 వేల నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రో -ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ అకడమిక్స్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి.సురేష్, వివిధ విభాగాల డీన్‌లు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్‌డివివిఎస్.భీమేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జండా ఊపి పోటీని ప్రారంభిస్తున్న ప్రో ఛాన్సలర్ సతీష్ రెడ్డి

పంట కాలువలో వ్యర్థాలు

ప్రజాశక్తి - కిర్లంపూడి

స్థానిక సింహాద్రి రాజు కాలువలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. కాలువకు సంబంధించిన కల్వర్టు కింద సాగునీటి ప్రవాహం సాగకుండా చెత్త అడ్డుకుంటోంది. రోజుల తరబడి చెత్త పేరుకుపోవడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతోంది. దీనిపై పంచాయతీ, ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలువ ద్వారా పిఠాపురం మండలం రాపర్తి, రాయవరం, దొంతమూరు, గొల్లప్రోలు మండలాలతో పాటు తదితర గ్రామాలకు పరిధిలోని సుమారు 10 వేల ఎకరాలకు సాగునీరు అందాల్సివుంది. దీనిపై జల వనరుల శాఖ అధికారులు పరివేక్షణ లేకపోవడంతో రైతులు సాగు నీటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. తక్షణమే కాలువలో ఉన్న వ్యర్థాలను తొలగించాలని రైతులు కోరుతున్నారు.



కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

లబ్ధిదారుల సర్వేను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

గృహ నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయిన ఎస్‌సి, ఎస్‌టి, బిసి లబ్ధిదారుల సర్వేను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ ఇఇ గుప్తా అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో హౌసింగ్ డిఇఇ బి.సువర్ణరాజు అధ్యక్షతన నియోజకవర్గస్థాయిలో సంబంధిత శాఖ సిబ్బందితో సమాఇవేశం జరగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రూ.1.80 లక్షల రుణంతో చేపట్టిన గృహ నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయని అన్నారు. వీటిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి లబ్ధిదారులకు ప్రభుత్వం అదనంగా నిధులు సమకూర్చేందుకు నిర్ణయించిందని తెలిపారు.గృహ నిర్మాణ శాఖ సిబ్బంది ఇంటింటా సర్వే చేసి నిలిచిపోయిన గృహాలకు సంబంధించిన లబ్ధిదారులను గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో కార్యాలయ ఎఒ ఎం. సత్యనారాయణమూర్తి, హౌసింగ్ ఎఇలు, మెప్మా సిఒ శ్రీదేవి పాల్గొన్నారు.

ఎంఎల్ఎపై ఆరోపణలు చేస్తే సహించం

ప్రజాశక్తి - సామర్లకోట

ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్పపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని టిడిపి నాయకులు హెచ్చరించారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు అందుగుల జార్జి చక్రవర్తి, తాతపూడి కృష్ణబాబు, కాళ్ళ రవీంద్ర, కాపవరపు కుమార్ మాట్లాడారు. వైసిపి నాయకులు చేసిన ఆరోపణలు వాస్తవం కాదన్నారు.

చేయూత నిత్యాన్నదానం ప్రారంభం

ప్రజాశక్తి - పిఠాపురం

స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిత్య అన్నదానం కార్యక్రమాన్ని బుధవారం ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరం, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ప్రారంభించడం అభినందనీయమన్నారు. పేదవాడి ఆకలి తీర్చాలని ఎంతో మందికి అన్నం పెట్టిన డొక్కా సీతమ్మ స్ఫూర్తితో ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ పి.సుజాత మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో మందికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బొజ్జా కుమార్, వి.సురేష్, కూటమి నాయకులు, చేయూత స్వచ్ఛంద సంస్థ సెక్రటరీ అలీమ్, చింతా పవన్‌కల్యాణ్, పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న ఎంఎల్‌సి రాజశేఖరం, రామస్వామి

మెయిన్‌రోడ్డులో భారీ లారీల రాకపోకలు

భారీ వాహనాలతో ట్రాఫిక్‌కు ఇబ్బందులు

ప్రజాశక్తి - రౌతులపూడి

విశాఖ జిల్లా నుంచి రవాణా సాగుతున్న లెటర్ రైట్ వాహనాలు, మండలంలోని గుమ్మ రేగుల, ఎస్.పైడిపాల, మల్లంపేట తదితర గ్రామాల నుంచి రవాణా సాగుతున్న నల్లరాతి క్వారీల వాహనలతో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురౌతున్నాయి. వివిధ గ్రామాల నుంచి ప్రజలు నిత్యం ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర పనుల కోసం రౌతులపూడికి పెద్దఎత్తున ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు ఈ మార్గంలో ప్రయాణించే భారీ వాహనాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల సమయాల్లో క్వారీ లారీలు రవాణాను నిలుపుదల చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

సోమన్నదొరకు ముద్రగడ పరామర్శ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని ధర్మవరం గ్రామానికి చెందిన రంగ స్థల నటుడు దొడ్డిపట్ల సోమన్నదొర ను నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. ఇటీవల కాలంలో ఆయన హార్ట్‌కు స్టంట్ వేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న ఆయన బుధవారం సోమన్నదొరను పరామర్శించి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో వైసిపి నాయకులు ఎంపిపి గొళ్ళ క్రాంతిసుధాకర్, బెహరా దొరబాబు, జల్లిగంపల ప్రభాకర్ రావు, రామిశెట్టి నాని, గుడాల వెంకటరత్నం, బంకు శ్రీను, జువ్వల చినబాబు, జువ్వల శ్రీను, రాపా గుర్రాజు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని వాలు తిమ్మాపురం, ఆనూరు గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పథకం పనులను ఎపిడి భానుప్రకాష్ బుధవారం పరిశీలించారు. కూలీల మస్తర్ రికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఉపాధి కూలీలతో మాట్లాడారు. ఉపాధి పనుల కల్పన, వేతనాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో జెఇ సతీష్‌కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ బాపూజీ, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఘనంగా ఫేర్‌వెల్ డే

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలు గ్రామంలోని ఆదర్ష్ ఇంజనీరింగ్ కళాశాలలో పాలిటెక్నిక్ విద్యార్థులు బుధవారం ఫేర్‌వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో కళాశాల ఛైర్మన్ బుర్రా అనుబాబు పాల్గొని మాట్లాడారు. మన జీవితం మన చేతిలోనే ఉందన్నారు. ఆ దిశగా విద్యార్థులు ఆలోచనలు చేసి ముందుకు సాగాలని సూచించారు. క్రమశిక్షణ, ప్రణాళికబద్ధంగా అడుగులు వేస్తే భవిష్యత్‌లో ఉన్నతంగా రాణించగలరని అన్నారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవిఎన్. రాజశేఖర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బుర్రా అఖిలేష్, బిటెక్ ప్రిన్సిపల్ డాక్టర్ వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ పడిపోయినవి

తూర్పుగోదావరి జిల్లా, గోకవరం మండలం, మల్లవరం గ్రామానికి చెందిన కరణం గోవిందు S/o. రమణ మల్లవరం గ్రామం నుండి జిరాక్స్ నిమిత్తం గోకవరం వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయాయి. **సర్వే నంబరు 257/1, డాక్యుమెంట్ నెంబర్ 1852 /2002** పడిపోయినవి. ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరు తెలుపగలరు.

సెల్: 9441005218

పాస్‌పోర్టు పడిపోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ అర్బన్ మండలం కాపురస్తులు **అలజంగి జయ గోపాలరావు గారి కుమారుడు అలజంగి శ్రీకాంత్ గారు** యావన్మందికి తెలియ జేయునది ఏమనగా,

నా యొక్క పాస్‌పోర్టు నెంబరు **N 0753458**, ది. 09-07-2015వ తేదీన విశాఖపట్నం వారు జారీ చేసిన పాస్‌పోర్టు నేను ది. 03-03-2025వ తేదీన జిరాక్స్ నిమిత్తం మా ఇంటి నుండి కాకినాడ భానుగుడి సెంటర్‌లో గల జిరాక్స్ షాపునకు జిరాక్స్ తీసుకొనుటకు వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ పాస్‌పోర్టు ఎవరికైన దొరికిన ఎడల ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

అలజంగి శ్రీకాంత్
S/o. జయ గోపాలరావు, డోర్ నెం. 5-5-10,
ఇబ్రహీం వీధి, సూర్యారావుపేట, కాకినాడ అర్బన్ మండలం
కాకినాడ జిల్లా, సెల్: 9398031917

ప్రకటన

మా క్లయింటు ప్రస్తుతం కాకినాడ జిల్లా, శంఖవరం మండలం, కత్తిపూడి గ్రామ కాపురస్తురాలు తిరుమలరెడ్డి సత్యవేణు, W/o. శ్రీనివాసరావు గారు ది. 19-3-2025వ తేదీన వారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ది. 7-5-2012వ తేదీన మా క్లయింటు అయిన తిరుమలరెడ్డి సత్యవేణ గారు హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ పరిధి తరమణిపేట పంచాయతి సర్వే నెం. 432, 435, 438 టు 441, ప్లాట్ నెం. 70 నందు సుమారు 244 చ॥గ॥లు స్థలమును క్రియం పొంది డాక్యుమెంట్ నెం. 1562/14 ప్రకారం సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం జరిగింది. ఆనాటి నుండి నేటి వరకు సదరు స్థలం మా క్లయింట్ స్వాధీన హక్కుభుక్తంలో ఉంది. గత 5 సం॥లుగా మా క్లయింటు తన తల్లి చనిపోయిన కారణంగా కత్తిపూడి గ్రామంలో వారి పుట్టింటి వద్ద ఉంటుంది. ది. 10-3-2025వ తేదీన పైన తెలిపిన సేల్ డీడ్ డాక్యుమెంట్ జిరాక్స్ నిమిత్తం తన భర్త గారు తీసుకు వెళ్ళుచుండగా డాక్యుమెంట్ మిస్ అయినది. ది. 16-3-2025వ తేదీన అన్నవరం పోలీసు వారికి రిపోర్టు ఇవ్వడం జరిగింది. సదరు ఆస్తి మా క్లయింటుదని, సదరు దస్తావేజులు పోయాయని యిందుమూలముగా తెలియజేయడమైనది. ఎవరికైనా దొరికిన ఎడల ఈక్రింది చిరునామాకు అందించవలసిందిగా కోరుచున్నాము.

రాజాల చిట్టిబాబు, న్యాయవాది/ నోటరీ
అన్నవరం — అన్నవరం, కాకినాడ జిల్లా
ది.19-3-2025 — సెల్: 9849478433

పన్ను చెల్లించకపోతే ఉద్యమించాలి

అఖిలపక్షం సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ రామకృష్ణ

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఒఎన్‌జిసి నుంచి పంచాయతీకి రావాల్సిన పన్నును చెల్లించకపోతే ఉద్యమానికి సిద్ధం కావాలని అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పి.మల్లవరం పంచాయతీ ఆవరణలో సర్పంచ్ పంపన రామకృష్ణ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయ కార్యదర్శి శ్రీరామ్ మాట్లాడుతూ ఒఎన్‌జిసి నుంచి సుమారు రూ.24.76 కోట్లు పన్ను బకాయి ఉండగా, రూ .9 కోట్లు వసూలు అయిందని, ఇంకా రూ.15.50 కోట్లు రావాల్సి ఉందని అన్నారు. ఒఎన్‌జిసి నుంచి రావాల్సిన సిఎస్ఆర్ నిధులు, పన్ను బకాయి వసూలుపై చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు ధూళిపూడి నాగేంద్రప్రసాద్, జడ్‌పి మాజీ ఛైర్మన్ దున్న జనార్దన్‌రావు, ఉంగరాల వెంకటేశ్వరరావు, ఎంపిటిసి సభ్యులు దున్నా రాంబాబు, విల్ల సత్యనారాయణ, తదితరులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమస్యను ఎంఎల్ఎ, ఎంపిల దృష్టికి తీసుకెళ్లాలని, వారి ద్వారా పరిష్కారం కాకపోతే ఉద్యమానికి సిద్ధం కావాలని నిర్ణయించారు.

బయోప్లాక్ టెక్నాలజీ ప్లాంట్ సందర్శన

ప్రజాశక్తి - తాళ్లరేవు

కోరంగిలో ఆక్వా ఆదర్శ రైతు కోడూరి ఆదినారాయణ చౌదరి నెలకొల్పిన బయో ప్లాక్ టెక్నాలజీ ప్లాంట్‌ను కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా టెక్నాలజీ ద్వారా వనామీ రొయ్యల పెంపకం విధానాన్ని పరిశీలించారు. ఫిబ్రవరి 17, 18 తేదీల్లో విజయవాడలో జరిగిన ఆక్వా కల్చర్ ఇన్నోవేషన్ టెక్ 2.0 సదస్సు లో మత్స్య సంపద అభివృద్ధి చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు మేరకు కలెక్టర్ ఈ సందర్శన చేశారు. ఈ సందర్భంగా రైతు ఆదినారాయణ చౌదరి నర్సరీలో పాటిస్తున్న యాజమాన్య పద్ధతులను కలెక్టర్‌కు వివరించారు. జిల్లా మత్స్య శాఖ అధికారి వి.కృష్ణారావు విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి తక్కువ భూమిలో ఎక్కువ ఉత్పత్తి సాధించడానికి ఈ టెక్నాలజీ ఉపయోగపడుతుందన్నారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా ఈ బయో ప్లాక్ టెక్నాలజీ ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.14 లక్షల రుణ సౌకర్యం కల్పిస్తుందన్నారు. ఎస్‌సి ఎస్‌టిలకు 60 శాతం, మిగిలిన వారికి 40 శాతం సబ్సిడీ ఉంటుందనానరు. వారి వెంట మత్స్యశాఖ ఎడి లావణ్య, ఎఫ్‌డిఒ గోపి, తహశీల్దార్ పి.త్రినాథరావు, ఎంపిడిఒ సత్యనారాయణ, ఆర్ఐ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రమణ, విఆర్‌ఒ సుబ్రహ్మణ్యం, ఎంపిటిసి పోతుల రత్నకుమారి, స్థానిక రైతులు ఉనానరు.

గ్రామపంచాయతీ కార్యాలయం, సూర్యారావుపాలెం
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు నోటీసు

రిక.నెం.05/2025 — తేది.19-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, సూర్యారావుపాలెం గ్రామపంచాయతీకి 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-4-2025 నుండి 31-3-2026 వరకు గల కాలమునకు ఈ దిగువ తెలిపిన సామాగ్రి సప్లయి చేయుటకు మరియు వివిధ సేవలు నిర్వహించుటకు సంబంధించిన సిబ్బంది యొక్క సీలు టెండర్లు ది. 22-03-2025 తేదీన ఉదయం 11 గంటలకు గ్రామపంచాయతీ నందు టెండరు దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 1 గం॥కు పంచాయతి కార్యదర్శి వారిచే గాని లేక వారి అధికారం ఇవ్వబడిన వారిచే గాని టెండర్లు తెరువబడును.

వ.నెం.	టెండరు వివరం	సంఖ్య	ధరావత్తు
1	పారిశుద్ధ్య సేవలు	4	రూ. 100/-
2	మంచినీటి సరఫరా సేవలు	2	రూ. 100/-
3	వీధి లైట్లు రిపేర్లు చేయుటకు	1	రూ. 100/-
4	వాటర్ వర్క్స్ సామాన్లు		రూ. 100/-
5	పారిశుద్ధ్య ప్రజారోగ్య సామాన్లు		రూ. 100/-
6	వీధి లైట్లు విడిభాగాలు మరియు కొత్త సెట్స్		రూ. 100/-
7	స్టేషనరీ సామాన్లు సప్లయి		రూ. 100/-

ఇతర విషయములు కార్యాలయ పని వేళల యందు తెలుసుకోవచ్చును.

సం/- **జి.వెంకట రతన్‌కుమార్**
పంచాయతి కార్యదర్శి, సూర్యారావుపాలెం

గ్రామపంచాయతీ కార్యాలయం, వెలగదుర్రు
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రిక.నెం.8/2025 — తేది.19-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, వెలగదుర్రు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-4-2025 నుండి 31-3-2026 వరకు ఈ దిగువ ఉదహరించిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు పిలవడమైనది. సదరు టెండర్లు ది. 25-03-2025వ తేదీ సాయంత్రం 04.00 గంటల వరకు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 04.30 గంటలకు టెండర్లు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేక వారి అధికారం ఇవ్వబడిన మరియొకరిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండరు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరం	సంఖ్య	ధరావత్తు
1	పారిశుద్ధ్య పనుల నిర్వహణ	2 పోస్టులు	ఒక్కొక్కరికి 50/-
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ (పంపు ఆపరేటర్)	1 పోస్టు	ఒక్కొక్కరికి 50/-
3	వీధి దీపములు రిపేరు చేయుటకు	1 పోస్టు	ఒక్కొక్కరికి 50/-
4	బుక్స్, స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట		రూ. 100/-
5	విద్యుత్ విడి భాగములు సరఫరా చేయుట		రూ. 100/-
6	ప్రజారోగ్య సామాన్లు సరఫరా చేయుట		రూ. 100/-
7	మంచినీటి సరఫరా సామాన్లు సరఫరా చేయుట		రూ. 100/-

సం/- **పంచాయతి కార్యదర్శి**
గ్రామపంచాయతి, వెలగదుర్రు
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

గ్రామపంచాయతీ కార్యాలయం, వడ్లూరు
ఉండ్రాజవరం మండలం, తూర్పుగోదావరి జిల్లా

టెండరు ప్రకటన

రిక.నెం. 23/2025 — తేది.14-03-2025

తూర్పుగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, వడ్లూరు గ్రామపంచాయతీ నందు 2025-2026 సంవత్సరమునకు అనగా ది. 01-04-2025 నుండి 31-03-2026 వరకు ఈ క్రింది ఉదహరించిన పనులు చేయుటకు సీలు వేసిన టెండర్లు పిలవడమైనది. సదరు టెండర్లు ది. 19-3-2025వ తేదీ సాయంత్రం 4.00 గంటల వరకూ టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4.30 లకు టెండర్లు పంచాయతి కార్యదర్శి వారిచే గాని, లేక వారి అధికారం ఇవ్వబడిన మరియొకరిచే గాని టెండర్లు తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్ నందు చూపబడిన టెండర్లు డిపాజిట్లు చెల్లించి రశీదు జతపరచవలెను. ఇతర వివరములు కార్యాలయం పని వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

షెడ్యూలు

వ.నెం.	వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	ప్రజారోగ్య పారిశుద్ధ్య నిర్వహణ పనులు చేయుటకు - 5 పోస్టులు (ఇంటింటికి చెత్త సేకరణ/ డ్రైన్ క్లీన్/ సెగ్రేసన్)	ఒక్కొక్కరికి రూ.50/-
2	రక్షిత మంచినీటి పథకములు నిర్వహణ - 2 పోస్టులు మరియు కార్యాలయ పనులు	ఒక్కొక్కరికి రూ.50/-
3	వీధి దీపములు రిపేరు చేయుటకు లైట్ ఒక్కింటికి రేటు - 1	రూ. 50/-
4	బుక్స్ & స్టేషనరీ సామాన్లు సరఫరా చేయుట	రూ. 100/-
5	విద్యుత్ విడి పరికరములు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
6	ప్రజారోగ్య సామానులు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
7	వాటర్ వర్క్స్ సామానులు సప్లయి చేయుట (కలెక్టర్ అప్రూవల్ ఆథరైజ్డ్ డీలర్లు మాత్రమే)	రూ. 100/-
8	పారిశుద్ధ్య రిక్షాలు సప్లయి చేయుట 2 రిక్షాలు	రూ. 100/-
9	ఆఫీస్ స్వీపరు పోస్టు - 1	రూ. 50/-

సం/- **శ్రీమతి రఘుమండ తేజశ్రీ**
సర్పంచ్, గ్రామపంచాయతి, వడ్లూరు
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా

సం/- **తిప్పాని రాజ్‌కుమార్**
పంచాయతి కార్యదర్శి, గ్రామపంచాయతి, వడ్లూరు
ఉండ్రాజవరం మండలం, తూ॥గో॥జిల్లా

IN THE COURT OF HONOURABLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT: RAJAMAHENDRAVARAM
O.S NO: 254 /2023

Between:
State Bank of India, RASMECC & SARC, Rajahmundry Rep. by its Manager ***...Plaintiff***
VS
M/S Priya Fancy Stores, Rep. by its proprietrix Kurikuri Krupamma. ***...Defendant***

SUMMONS

To
M/S Priya Fancy Stores Rep. by its proprietrix, Kurikuri Krupamma, D/O Late Srinu, D.NO: 6-354, Mallayyapeta, Sivalayam Street, KATERU RAJAHMUNDRY.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount Rs 1,47,593/- together with subsequent interest and other reliefs. The above suit stand posted **to 28-03-2025** for your appearance either in person or through a pleader on the above-mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim, failing which the matter will be disposed of as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate,
Rajamahendravaram.
Cell: 9059549017

మహారాజశ్రీ 1వ అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
O.S. No. 266/2024

Between:
Sathi Srinivas Reddy, Son of Satyanarayana Reddy, Hindu, aged 53 years, resident of Door No. 3-59, Devangula Street, Rajanagaram. ***...Plaintiff***
AND
Bandaru Sri Venkata Naga Rajya Lakshmi, D/o. Bandaru Swamiyajulu, Hindu, aged 48 years, resident of Flat No. 103, Sri Shaswatha's Tulips Apartment, Gadalamma Nagar Road, Rajamahendravaram. ***...Defendant***

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 01-4-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి — **కె.భరణికుమార్**
18-3-2025 — అడ్వకేట్, రాజమండ్రి

ప్రకటన

నా క్లయింటు అయిన నాయన శైలజ, W/o. ఎనమరెడ్డి జయవర్ధనరెడ్డి, D/o. లక్ష్మణరెడ్డి, డో.నెం. 80-17-21, కోకా భాస్కరమ్మ నగర్, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి డో.నెం. 14-193/1, ఆర్.టి.సి. కాంప్లెక్స్ రోడ్డు, రాజమండ్రి కాపురస్తులు **నారా కనక మహాలక్ష్మి, భర్త: నారా వెంకట సత్యనారాయణ** ఆర్యాపురం అన్నపూర్ణ హైట్స్, డో.నెం.12-21-9, 10 ప్లాట్ నెంబర్లు 101, 102, 103 నెంబర్లు గల ఆస్తిని నా క్లయింటు పై వారి వద్ద నుండి కొనుగోలు చేసియున్నారు. సదరు ఆస్తి నా క్లయింటు IDFC First Bank తిలక్ రోడ్డు, రాజమండ్రి బ్రాంచ్ నందు లోను నిమిత్తం అగ్రిమెంటు వ్రాయించుకొనియున్నారు.

కావున పై ప్లాట్ నెంబర్లు ఆస్తితో ఎవరికైనా తనఖాలు గాని, కోర్టు కేసులు గాని, వారసత్వపు హక్కులు గాని, బ్యాంకు లోనులు గాని మరియు ఏవిధమైన అభ్యంతరములు ఉన్న ఎడల 7 రోజులలో వారి అభ్యంతరములను వ్రాతపూర్వకంగా తగిన ఆధారముల కాపీలతో ఈక్రింది అడ్రస్‌కి తెలియజేయవలెను. గడువు తేదీ తదుపరి వచ్చు అభ్యంతరములు నా క్లయింటును మరియు ఆస్తిని బైండు చేయవని, గడువు తేదీలోపు ఏవిధమైన అభ్యంతరములు రానియెడల నా క్లయింటు పైన తెలిపిన బ్యాంక్ నందు లోను తీసుకొందురని ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడమైనది.

__షెడ్యూలు:__ తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి ఆర్యాపురం శేషయ్యమెట్ల వార్డు నెంబరు 9లో ఉన్న అన్నపూర్ణ హైట్స్, డో.నెం. 12-21-9, 10 ప్లాట్ నెంబర్లు 101, 102, 103 నెంబర్లు గల ఆస్తి.

సి.పి.ఆర్.రెడ్డి, అడ్వకేట్
ప్లాట్ నెం.403, ధార్వాడ టవర్స్
రాజమండ్రి — టి.నగర్, రాజమండ్రి
18-3-2025 — సెల్: 9133143939

ప్రకటన

నా క్లయింట్లు అయిన **1. పూడి వెంకట గోపాలకృష్ణ,** S/o. సూర్యచంద్ర రావు, ఇతని భార్య 2. పూడి వెంకట దేవి ప్రసన్న గార్లు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

(లేటు) ఏనుగుల వెంకట సత్యనారాయణ గారి కుమార్తెలు 1. ఏనుగుల రాధిక, 2. ఏనుగుల హారిక మరియు (లేటు) ఏనుగుల దుర్గాప్రసాద్ గారి భార్య 3. ఏనుగుల సుజాత, వీరి కుమార్తె 4. ఏనుగుల నిఖిల, 1, 2, 4 వారల తాతగారు, 3వ వారకి మామగారు అయిన (లేటు) ఏనుగుల అప్పారావు గారు ది. 19-2-1965 దస్తావేజు నెం. 575/1965 గా క్రయం పొందిన షెడ్యూలు దాఖలా ఆస్తిని వారు జీవిత కాలంలో అనుభవిస్తూ ది. 18-6-1987న కాలం చేసియున్నారని, వారికి వారసులుగా 1, 2 వార్ల తండ్రి గారు ఏనుగుల వెంకట సత్యనారాయణ గారు, 3వ వారి భర్త, 4వ తండ్రి అయిన ఏనుగుల దుర్గాప్రసాద్ గారు ది. 24-12-1999, దస్తావేజు నెం. 2032/1999 గా విభాగం చేసుకున్నారని, వారి అనంతరం పైన తెలిపిన 1 నుంచి 4 వార్లకు షెడ్యూలు దాఖలా ఆస్తి దఖలు పడినదని వారు మా క్లయింట్సుకి అమ్మ వచ్చినారు. కావున సదరు షెడ్యూలు ఆస్తిపై వారి వారసత్వంనకు సంబంధించి ఎవరికయిన అభ్యంతరములు ఉన్న ఎడల ఈరోజు లగాయితు ఒక వారం రోజులలో లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. తరువాత వచ్చే అభ్యంతరాలకు నా క్లయింట్సుకు బైండు కాజాలవు.

__షెడ్యూలు:__ తూ॥గో॥జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రారులో చేరి, రాజమండ్రి రూరల్ మండలం, కడియం సబు రిజిస్ట్రారు వారి కార్యాలయం చేరి, బొమ్మూరు గ్రామపంచాయతీ ఏరియా, డో.నెం. 5-169, మూడు అయిటములుగా మొత్తం 541 చ॥గ॥లు.

కె.మల్లేశ్వరరావు
అడ్వకేట్, గోరక్షణపేట
రాజమండ్రి — రాజమండ్రి
19-3-25 — సెల్: 9618064657